Reg. No. M. 2580.

శ్రీయుత

సంవత్సర చందా రు ౩ లు.



నెల్లూరుజిల్లా జమీందారీ రైతు సంఘ పక్షమున ప్రకటింపబడు వారపత్రిక

సంపుటము ౧. | శనివారము ౧౦-౧౨-౧౯౩౧ నెల్లూరు | సంచిక ౨౯.

నమ్ము, నమ్మకపో—

అలగ్జాండరు డ్యూమా అను ఫ్రెంచి నవలాకారుడు (మాంటిక్రిస్టో గ్రంథకర్త) 1317 నవల వ్రాసినాడు అనగా 40 ఏండ్లు 12 దినాలకొక గ్రంథము.

◆ ◆ ◆

1914 లో డేవిస్ కప్ టెన్నిస్ పందెములందు మ్యాక్ లాగ్‌లిన్ అనువాడు 17-15 సెట్లలో బ్రూక్స్ అను వానిని ఓడించినాడు.

◆ ◆ ◆

క్యాలిఫోర్నియా రాష్ట్రమందు మిస్సనరి దగ్గర నాలుగు రెక్కలు కలిగిన కోడి ఒకటి వున్నది.

◆ ◆ ◆

రెయిజర్ బిల్లా అను ఒక జర్మన్ పోలీసునకు కోర్టులో 8 మారులు విచారింపబడి 2 మారులు మరణశిక్ష విధింపబడినది.

◆ ◆ ◆

సెవక్ లాండ్సురాణి ఇస్‌బెల్లా అనునామె ఆస్టెండ్ కోటను తిరిగి పట్టుకొనవరకు గుడ్డలమార్చనని ప్రతిజ్ఞ బట్టి అట్లే 3 సం 3 నె 3 దినములు దుస్తుల మార్చలేదు.

◆ ◆ ◆

గయానా దేశములు చేపలు నేలమీదకుపోయి చెట్లు పైకెక్కి ఒక చిన్నమైన కూతవేయుచు చేపలు కట్టుచున్నవి.

ప్యారిస్ నగర సంగ్రహశాలలో ఉన్నవాడను ఒక అంతర్జాతీయ చిత్రము 1911 క్రీస్తు కొట్టుకొనిపోయినది.

◆ ◆ ◆

అట్లాంట పట్టణమున ఒక హోటలులో ఒక గద్ద ఎగిరివచ్చి ఒక బిడ్డను అద్దములో గుచ్చుకొని పోయినది.

◆ ◆ ◆

జార్జి షెపర్డ్ అను 83 ఏండ్ల ముసలి 81 దినములలో 841 మైళ్ళు నడచినాడు.

◆ ◆ ◆

పొదిలి కరణానికి చిరా ఫ్రాన్సు జైనుకుట.

ఓట్ల ప్రచారములో మహారాజాగారి పొత్తులో ఉపన్యాసమిస్తూ పొదిలి కరణం గారు ప్రజాప్రతినిధుల యొక్క కారణం వారికి ప్రారంభించక నమ్మి పెట్టలేక పన్నుల నమ్మకము అని చెప్పి జమీందారుగారి పేరట చేయుచు పోరాడలేదని. పేర రాజధర్మములో పేదలను వారికే కాని చేయుచుండెను. అనగా జనమాత్రం బతికియుండ కేవలం కన్న పేదవారి పరమాత్ముడే తీర్చుచుండును అధికార్ల దురాగ్రహానికి పాత్రుడైనాడు.

కోట పోలీసు కరణం సత్యాగ్రహంలో రాజీనామా పెట్టినందుకు యిప్పుడు గాంధి ఇర్విన్

కరణీకపు పనులకు ప్రజలకు ఉద్యోగములు పొందిన జమీందారు ఉద్యోగస్తులు దురాగ్రహ చిత్తులై, కాబట్టి వారికి జమీందారు పనులు చేయుటకు ప్రజలను కష్టపెట్టుట పనికి రాదని జమీందారు ఆజ్ఞను దినము పేదలు బాధపెట్టుచున్నారు.

ఇటువంటి పేదలకు ప్రజాప్రతినిధులు చేయవలసిన ఉపకారములు జమీందారు గ్రామాధికార్లను జమీందార్ల చేతులలో ఉన్నందున తీసివేయవలెనని పేదలు పన్నులు కట్టుటకు నిరాకరించుచున్నారు. ప్రజలు స్వరాజ్యమునకై పోరాడుచున్నారు. ఈ కార్యము కాబట్టి ప్రజాస్వామ్యముకై పోరాడుచున్నారు. ఇందులో ఎవరు అడ్డము రాకూడదు.

పెరిమిడిలో సభలు

వెంకటగిరి తాలూకా జమీందారీ రైతు సంఘ కమిటీ తీర్మానము ప్రకారం రంగ సభలు పెరిమిడిలో యీ నెల 17 తేదీ

గును. సభలలో

దును. రైతు బెల్లం

ను.

పుత్తేటి నా... రెడ్డి

నెల్లూరుజిల్లా జమీందారి రైతు సభ.

అధ్యక్షులు విశ్వనాధదాసు మహాశయో ఉపన్యాసము.

(గతసంచిక శేషము)

(6) కిస్తును హెచ్చించు హక్కు పొసగు వరకును ఆ శాస్త్రీయముగ రైతుభూమిని ఆక్రమించుకొనుటకుండెదని అని హైకోర్టు జడ్జీలు అభిప్రాయపడిరి. మరియూ యిది 1908 సంవత్సరపు పర్మనెంటు సెటిల్ మెంటు సూత్రములకు భంగముగానున్నది. రెంటులను ఒకసారి నిర్ణయించిన తర్వాత హెచ్చించుటకు సూత్రముల ఇకను అచట్టమున ఏలుంచబడెనో యింకా తెలియుటలేదు.

(7) జమీందారీరైతుకు ఉరికనుగా పశువుల మేపుకొనుటకు, వ్యవసాయపనిముట్లకు కొయ్యను కొట్టుకొనుటకు, కుటుంబోపయోగముకు వంటచెరకు కొట్టుకొనుటకు అక్కడందు అవకాశముల గల్పింపబడలేదు.

(8) 1908 సం॥ రపు ఎస్టేట్సు ల్యాండు ఆక్టు తర్వాత సంవత్సరములలో గావించిన వాగ్దానము ప్రకారము మద్రాసు ప్రభుత్వమువారు నిధిసంస్థాన భూములను వారి అనుమతిని గురుతించక సర్వేచేసి, రెంటుల నిర్ణయించి యుండవలసినది. బెంగాలు 1885 లో టెనన్సీ చట్టమును చేసినప్పుడు ఇట్లే గావించిరి. ఈధర్మమును ప్రభుత్వము నెరవేర్చకపోవుటచే వ్యాజ్యముల తగ్గించి రైతుయొక్క భూస్వామియొక్క యోగక్షేమముల రక్షించుటకు అట్టిందు కల్పించు కొనుటకు వీలులేని ఒకనిబంధన కల్పించబడలేదు.

(9) నూతన సవరణచట్టము వారుచెట్లను నాటించుచు వృద్ధిని రోధకరముగా నుంచుటయేగాక, ఉపద్రవకరముగానున్నది.

(10) రైతుభూమిని జమీందారు పోలీసు సహాయముతో జప్తిచేసి, యేలంవేసి జాయింటియు అధికారముల అక్కడుండి తొలగింపబడలేదు. ఇది అనవసరము ఉపద్రవకరము, మరియూ రైతులకు నష్టదాయకము.

సవరణచట్టమును ఉపసంహరించుకొనవలయును

ప్రభుత్వ చర్యలో నిరసించుట ఈ. ల్యాం. అక్టు సవరణను గూర్చియాము తీవ్రవర్షములు ప్రభుత్వము గూర్చి, జిల్లా తాలూకాల చట్టసభలలో కంకేచ్చల బహిరంగముగా జరిగిన ప్రభుత్వము యీ సంస్థలలో అతిక్రూరముగా కొనసాగించెను. అగస్టు 8 తేది శాసనసభలో ప్రవేశపెట్టబడిన ఆవశ్యకమునకు నిర్ణయము తెలుపవలెనుగానిందా సవరణ చట్టమును ప్రకటించిరి, అన్యాయమగు పద్ధతిపై ఏరోజుకు గంటమువలన శాసనసభలో ప్రవేశపెట్టబడుటకు ఆగిపోయి యిప్పటికి దాని విమర్శించుటకు అవకాశము యేర్పడినది. ఇట్టి ప్రధానచట్టములు పరిశీలనమునకు కల్పించప్పుడు సమస్తమునిమయమయిన పూర్తిగా యిచ్చుటకు చట్టముతో ప్రజలు వాంఛించుటకగాని, యిట్టిసవరణచట్టమును కోరరు. ఒక సవరణచట్టమునందు యింతయుంతు దానిని సవరించుటకు అవకాశములులేవు.

జమీందారులకు ఎస్టేటులనిచ్చిన

సన్నద్ ఇస్తిమిరార్

గోముఖ్యనిబంధన

తమరైతుల సంపదభివృద్ధికి, సౌఖ్యములకు బాధ్యత వహించవలెను

భారతదేశమున నూటికి 60 పాళ్లు విస్తీర్ణమును ఆక్రమించియున్న జమీందారులు రక్షణకువారు రయితులు తీర్పులిచ్చి చేయుచున్నారు.

ఈపరతు భంగమును గూర్చి ప్రభుత్వమేల చర్య దీసికొనదు?

హారుచేయు సహాయమేనా?

శాసనసభా సూత్రములనను సరిందిఫ్రభుత్వము వారు ఏదైన మార్పును ఉద్దేశించిన చేసప్పు, లేకవారు సమ్మతించిన చేసప్పు ఆ గారి యొక్క సభ్యులు ఒక్క సూత్రము నైనను యీచట్టమును తాకుటకు వీలులేదు. ఇక సభవారు ప్రత్యేకముగా నియమించిన చేసప్పు దీనిని దన్నుపారు జమీందారులతోను ఉద్యోగస్థులతోను నిండియున్న ప్రస్తుత శాసనసభ యిందు ఇట్టివాటికి మేలుగాని తావులేదు. మరియు సమస్తమనయము లందును అభివృద్ధినిగూర్చగలిగిన రాజ్యాంగవిధానమునుగూర్చి చెర్చలు సహాయించు యీసమయమున దీనిని దరుమవరేచు సమీపించుచున్న నిరిక్ సర్వేయు నూతనశాసనసభలోనికి రోజుల యీమాటిని పెట్టకలయుండి ఇక కాలమును నిలువయుంచు. తమనస్యకర్తలని భ్రమపెందుచుండిన ప్రజలకు ఇది హానికర పెట్టిన్నా మహాపకారమయా! దేశాధ్యయనమును బాధ్యతవహించినవని చెప్పుకొను యీ ప్రభుత్వముగాని, యీ శాసనసభగాని, రైతులను జమీందారులకు అప్పగించి, ప్రస్తుత సవరణ చట్టమునందు దలి రయితుల హక్కులిరుపులను, తీర్పు పిఱ్ఱివేయు వేరులేవి రిస్తుక్వారముల పెత్తనపెట్టుటకు జమీందారులకు హక్కుల జొరంగజాలదు. రయితుసంఘముల మగునట్లు శాసనసభవారు యీచట్టమును సవరించుదుగాకకే ఈ లోపల ఏరేని చేయుచు యీకాలము నుమ్మ తుద్ధిపడవలయును వారు ఉద్దేశించుచున్నయుకు యీచట్టమును ప్రవేశపెట్టుటకు ఇది సమయము కాదు. కావున ప్రభుత్వము వారు వెనుకకు తీసికొని దీనిని ప్రస్తుతము ఆపెదరని భావించుచున్నాము. మరియు దీనిని విరోధించి త్రోసివేయుటకు శాసనసభాసభ్యుల ప్రార్థించుచున్నాము.

శాసనకర్తల పరీక్ష.

ఈచట్టము సభలో ప్రవేశపెట్టబడినపుడో, సభ్యుల ధర్మగౌరవములకు, విశ్వాసముతో తమయోజక వర్గముల శ్రేయముల రక్షించెదమని గావించిన ఎన్నికలవాగ్దానములకు ఇదియొక పరీక్ష. వెంకటగిరి, బొబ్బిలి, పర్లాకిమిడి, మొదలగు అనేకమంది జమీందారులు రయితుల రక్షణమునకుగా వారి ప్రతినిధులుగా శాసనసభలో ప్రవేశించియున్నారు భూస్వాములకు భిన్నాభిప్రాయులగు రయితులకు వీరు ప్రాతినిధ్యము వహించుట చాలకష్టతర కార్యము. కావున శాసనసభాసభ్యులందరు, రయితులకు ప్రాతినిధ్యము వహించిన జమీందారులందరు గూడసహా చిత్తమైన యీశాసనసభగొప్పలను సమ్మతించకుందురుగాక.

భూస్వాములకు హెచ్చరిక.

జమీందారీ రయితురక్తము పీల్చివేయబడుచున్నది. మరియు దీనివలనకలుగు ఘోర ఆర్థికదుస్థితిని గూడ సరకు గొనబడుటలేదు. జమీందారులకు పర్మనెంటు సెటిల్ మెంటు ప్రకారము యీఎస్టేటుల నొసంగిన సన్నద్ యుల్కియత్ ఇస్తిమిరార్ (సన్నదులు) నందు యీ మూడు షరతులు విధింపబడినవి:— (1) సకాలములో తప్పక పేష్ కిస్తుల చెల్లింపవలయును. (2) తమ ఎస్టేటుల రయితుల సంపదభివృద్ధిని సౌఖ్యముల పోషించి పాలింపవలయును. (3) ప్రభుత్వమునకు సమస్త నియమములలో సహాయము చేయుచుండవలయును. వీనిలో ఏయొక్కదానినైనను భూస్వాములు పాలింపకపోతే పర్మనెంటు సెటిల్ మెంటుకు భంగముకలుగును. అట్టి సన్నదునందు అంతర్గత ప్రధానమైన సూత్రము వ్యవసాయాభివృద్ధి కృషిపర సంపదభివృద్ధిని జమీందారులు తీసికొని ధగ్గ్ము గావించినచో పర్మనెంటు సెటిల్ మెంటును శాసనసభ్యులు చేయుట ప్రభుత్వమునుగాని ప్రజలు నిందించవలయును.

పోలూరు తాలూకా జమీందారీ రైతుల మహాసభ.

20-10-1931 సూలూరుపేట

జయగోకులహాలులో సమావేశమగును

అధ్యక్షులు.

దేశభక్తాగ్రేసరులును, స్వార్థత్యాగులు నగు.

గద్దె రంగయ్య నాయుడుగారు

రైతులెల్లరు విచ్చేయ ప్రార్థితులు.

రైతుకోలాహలవార్త ఆశేరి [illegible] ప్రాంతములో రాదయ్యను.

కాకు సుందరరామ రెడ్డి,

స్వాగత సంఘాధ్యక్షుడు.

బ్రిటీషు ప్రభుత్వము చేసిన భంగము.

జమీందారీల విక్రేతలకు బ్రిటీషు ప్రభుత్వము వారు కూడ పర్మనెంటు సెటల్ మెంటు అనే శాసనము, సూత్రముల అనేకవిధముల రయితుల భారము [illegible] చేసి. ప. సె. కు భిన్నముగా మొదట 1871 లో [illegible] చెప్పను విధించిరి. మరల 1931 లో గావింపబడిన ఇనాం [illegible] అక్టు ప్రకారము వ్యవసాయక ఆదాయముపై సూపర్ అదాయపు పన్ను విధించిరి.

1908 లో జమీందారులకే అవిభాజ్యత సంస్థాన చట్టము (ఇంపార్టబుల్ ఎస్టేట్సు అక్టు) వచ్చె ఆందోళనము సల్పిన విపరీతము ఈచట్టము ఒక్కొకలను పోటుతో ప. సె. సనదుల ప్రాతిపదికయై అక్షయమును పడిపోయెచున్నది. ఈచట్టము ప. సె. కొద్దుశేషములలో అనేకొన్న విధములగా, హిందూ న్యాయ శాస్త్రమున విభజన లొసగు [illegible] టులకలె భూస్వాములకు యాఎస్టేటుల [illegible] చేయుచున్నది.

పర్మనెంటు సెటల్ మెంటు పొరపాటువని.

విశేష అనుభవజ్ఞుడైన ఒక సివిలియను అధ్యక్షత వహించిన, అధికారముతో విచారణ నిర్ణయము చేయగలిగిన పన్నులవిచారణ సంఘమువారు యావత్తు ఇండియా కంతటికిని పర్మనెంటు సెటల్ మెంటు పెద్ద పొరపాటని ఏకగ్రీవముగా అభిప్రాయపడుచు, ఎస్టేటులు, నరులనిమిత్తై ఇనాం [illegible] విభజింపబడవలయునని సూచించిరి, మొన్నటి వైనము సన్నము గాయకూడని భూస్వాములపై మరల సంకట ముచు (ఎక్కువఆస్తి నివసించి చనిపోయినవారి ఆస్తిపై ఎక్కువ గా విధించుచున్నను. చనిపోయినవానికి ఆస్తి సంక్రమించినవానికి గల సంబంధము దూరమగుకొలది యాపన్నులేమి హెచ్చుచుండును) విధింపవల యునని తమనివేదికలో పొక్కి వాసిరి ఉదాహరణ ములగు అంగ్లేయులు ప. సె. విధానమును నిరసింపుటకు సంకోచించలేదని సూచించుటకే యీఅంశము లన్నియు తెలిపితిని.

ప. సె. సూత్రముల మూలముగ బ్రిటీషు ప్రభుత్వము పలేపలే కొన్నిశాసనముల చేసినది. జమీనులు విభాగించుకొను విధానమును సంరక్షించునట్లుగా ఇంపార్టబుల్ ఎస్టేట్సుకొరకు అక్టుజమీందారులకే ఆందోళన సల్పిరి దీనివలన పర్మనెంటు సెటల్ మెంటు బ్రిటీషు ప్రభుత్వముచే కొట్టివేయబడి నట్లు, భారతీయులు అంగ్లేయులకు పెద్దలచే నిరసింప [illegible] అధికార నిర్ణయము చేయగలిగిన ప్రకటన [illegible] ఒప్పుకొనబడినట్లును తేలుచున్నది. జమీందా [illegible] ధర్మపాలనమునగా సృష్టింపబడిరో ఆ అర్థమును ఇంకనైనను తెరవేర్చెదరో లేకో మనము చూచుటకు నిరీక్షించుచుండవలయును. కావున వారి హక్కులు వారే సవరించు [illegible] యత్నించవలయును లేనిచో అంత్యము తనంతటనే రాగలదు.

ముగింపు.

ముగింపుగా నా మాట ఒకటి చెప్పదలచితిని. జమీందారీ రయితుల విమోచనము తనపును [illegible] సిద్ధమని [illegible] మొదలు [illegible] సమస్య యిప్పటిది కాదు, ఇంతకాలము [illegible] అఖిల భారత కాంగ్రెసు సంఘ కార్యవర్గమును [illegible] కృష్ణాకన్యాకుమారి భారతీయ ప్రజలందరి [illegible] కల్పించుచున్నది. నాయకులు [illegible] నేను మొదలు జమీందారీ రయితులు అభ్యర్థించు [illegible] కాంగ్రెసువారు ఎందుకన వర్తెలలో [illegible] నివసించు జాతి సమానముగ అభివృద్ధి పొందనిదే భారతజాతీయత సర్వతోముఖముగ అభివృద్ధి వికాసముల పొందజాలదు. భారతదేశ విస్తీర్ణములో నాలుగో 60 పాళ్లు జమీందారీల వ్యాప్తిలో నున్నది. కావున సహాయమును అత్యంతముగ కోరుచున్న జమీందారీ రయితుల ఉద్యమాల నొసంగనిదే దేశమును వృద్ధి కొనిపోవు టను గూర్చి యాల్లాసము వృథాప్రయాసము. కేవలము [illegible] తన భాగమును పొందుటకు జమీందారీ రయితుల సర్వోత్కృష్టమగు తగిన కర్తవ్యమ నొసంగు [illegible]

ఇతర దేశములలో కీర్తి వసూలు.

జమీందారీ రయితు సమస్య అత్యంత ప్రాముఖ్యమైనది. భారతభూమి రాజ్యాంగ విధాన నిర్మాణాంతరము రాజ్యాంగ జాతీయ [illegible] పరిష్కరించవలసి యున్నది. జమీందారీ రయితులు [illegible] పైన ప్రేలాపములు సహకరించువారుల [illegible] యీ వేమాత్రము [illegible] లను. వేరె ఆర్థిక దుస్థితిలో ఇతరదేశములందలి ప్రభుత్వములు [illegible] సంరక్షించుట తమ ప్రత్యేకధర్మమని భావించుచుండ, మనకున్న కర్తలను [illegible] ప్రభుత్వము [illegible] లో నిరసించి రయితులను [illegible] చేసి [illegible] జమీందారులను అదనపు మొసంగి రయితు బాధల ఇనుమడింప చేయుచున్నది. శాంతి భద్రతల కాపాడుటకు మనకాను ప్రభుత్వము సాయము కొంతవరకు పోలీసు లాభము [illegible] కానీ ఈగొప్ప ఆచరణయందు తమకన్నను [illegible] సహాయ మొనర్చవలసిన రయితు సంఘములకు [illegible] ఉపయోగ పడుచున్నది. ఇదిగాక ఎ. ల్యా. అక్టు క్యానూ న్యాయ విధానములే రయితు చరాస్తిని జప్తీచేసి సంరక్షించుటకొన్న జమీందారుని దురహంకృతికి [illegible] నియమించుచున్నది ఇట్టి విధానమును ఎన్నాళ్లు [illegible] చెప్పవలె.

చేత ఆర్థిక దుస్థితిని పూర్తిగ గడచునట్లుగా ఆమెరికా సంయుక్తరాష్ట్రం ప్రభుత్వము రయితు కట్టవలసిన శిస్తును వాయిదాలలో [illegible] ధనమును చేతిలో పుష్కలమగుచున్న ఇట్టి దేశము చాలాభాగము శిస్తు [illegible] స్వాముల యొక్క [illegible] బ్రిటీషువారిని మూలము తమదేశమునందు శాంతి దేశమును పూర్వాభ్యుదయము [illegible]

(ఇంకను ఉన్నది)

జమీందారీ రైతు

1931 సెప్టెంబరు నెల 10 ది.

శనివారము.

కనీసపు కోర్కె.

« స్వాధీనతయే లంను గర్భింటు
గ్రామమే యుతు మా అద్భుతము »

—

రెండేండ్లనాడు జననమొందిన బాలార్భకము లెక్కింపరాని సర్వతోభద్ర ప్రపూర్ణమై అభివృద్ధినొందుచున్న జమీందారీ రయితు సంఘ మహోద్దేశ్యముల మరియొకమారు ఆంధ్రలోకమునకు ప్రస్ఫుటముగ నివేదింప కుతూహల పడుచున్నాము. ఆంధ్రమండలములలో ప్రతి జమీందారీయందును జాగరణము గలిగి కార్యోన్ముఖముగు చున్నది. ఇక యీమండలమున యీ సంఘమొక అజేయభూరితమ శక్తిగా వెలుగొందు చున్నది. రయితు స్వాతంత్ర్య శంఖారావము పల్లీ పట్టణములందలి ప్రతి మహాసౌధమును ప్రతిజీర్ణ కుటీరమును చైతన్య సుస్వనముతో ప్రవేశించి ఆత్మజ్ఞానమును ప్రభవింపజేసి, స్వాతంత్ర్య దేవతారాధనమునకు బలిదానముల గొని బయలుదేరి దీసినది. దైవ ప్రేరితమైన ఒక మెరుపుల దండువలె, జగీషోన్మాదమగు ఒక ప్రచండ మహావాహినివలె నవోదిత స్వాతంత్ర్య తేజోమూర్తిని గొల్వ రయితుజానిక ప్రవాహము వెల్లువకట్టి ప్రవహించుచున్నది. దీని నాపుశక్తి పుట్టినట్లు చరిత్ర రుజువు చేయుటలేదు. వీరికి త్యాగమండిత విజయలబ్ధి దైవనిర్దిష్టము పైన అధునికమానవ ప్రవృత్తికి శాంతి గూర్పగలిగిన పుణ్యవాంఛ. దీనినిరోధించుట గంగాస్రోతస్వినిని మీగాళ్ల నడ్డుటవంటిది.

ప్రపంచమునందలి ప్రతి స్వాతంత్ర్య సమరమును భిక్షాపాత్రికలతో, అణుమాత్రమైన కోర్కెలతో ప్రారంభింపబడినవి. దీని ఫలితము చరిత్రల్లో నాలుకకొననుండి వచ్చే తేనె బూసిన మాటలు! ఈనాటికిని కొంతకాలము. ప్రజాభిప్రాయ నిరోధక సంస్థల కృపాంగావలోకనములకు పాత్రీకరింపబడిన వారుదక్కు, యీ స్వాతంత్ర ఛాయతో మోజులుదీరి స్వాతంత్ర్య సత్వమును గోరుదివ్యతృష్ణాపరులు తీవ్రవాదమునకు కడంగి భిక్షాపాత్రను ఛిన్నముచేసి, స్వయంశక్తిని పెంచుకొని, పోరి, నలిగి చచ్చి అవశిష్టులైనవారు వాంఛిత పుణ్యఫలమును బొందుట స్వాతంత్ర్య సంగ్రామ గాథాక్రమము. భారత జాతీయ మహాసభ ఇందులకు ప్రబలతార్కాణము. బ్రిటనుతో ఎట్టి సంబంధము లేని, ఛాయాదూషితముగాని, స్వచ్ఛమగు స్వాతంత్ర్యమును భారత జాతి నేడు గోరుచున్నది. రాజ్యాంగముల నెరపు ప్రభుత్వమే దీనిని విప్లవసంసూచకమని దీనితోడనే రాయబారముల నెరపుచున్నది. ఇంగ్లండునందే ధనికుల తుదముట్టించి వారి రాజ్యమును స్థాపింప యత్నించు లేబరు పక్షము విప్లవపక్షమని గర్హింపబడక, రాజ్యాంగ నౌకచుక్కాని పట్టుకొని ఆర్థిక దుస్థితి వేలాకల్లోల ఘూర్ణితమైన రాజకీయ మహాసముద్రముపై తనతరణిని సురక్షితముగ గొనిపోగలిగినది. ఇట్లే నేడు ప్రతిదేశమునందును ఉదారాశయపూర్ణమగు అతివాదము తలయెత్తి దేశస్థితుల పాలించుచున్నది. మా జమీందారీ రయితు సంఘముగూడ ఆదియందు యాచ్ఞాయాత్రతోనే ప్రారంభించినది. జమీందారుల నగరిద్వారముల కాదికాది రయితులు బడుగులై పోయినారు; కడకు ఎముకలుగూడ అరిగిపోయినవి. చేయబడిన వాగ్దానములు అణుమాత్రమైనను పాలింపబడలేదు. రాజునాజ్ఞ ఒకతెన్ను, దివాను హుకుం వేరు జాడ, యువరాజువాంఛ మరియొకటి, తహసీల్దారుని వక్రబుద్ధి నిశితము, తుదకు రైతు కడగండ్లు. ఇది చరాచరకృతిలో ప్రతియాచకునికి అనుభవమైనది. ఇక స్వయంశక్తి, సర్వహక్కులకు మూలమని గుర్తెరింగి, నిర్భీక నిరాకరణోద్యమమని స్ఫురించుకొన్న ఆత్మగౌరవము గలరయితు అక్రీలకార్యమునకు ఎట్లు కడంగును? ఒకవేళ ఒకదెబ్బ తీసెను చేసిన, ఒకదావా తెచ్చి నంచరించుకొనిన, ఒక అడవిలో పుల్లల గొట్టుకొనిచ్చిన, భూస్వాముల చట్టము పొందిన, భూస్వాములను చట్టము నిరంకుశులుగా గావించినంత కాలము వీటివలన రయితులకు ఏమి లాభముండగలదు. శరీరాంతర్గతమైన దారుణ వ్యాధిని కదిలించక పైపై పుటమించిన బొబ్బలు నిర్మూలించిన వైద్యునికి లాభముండునేమోగాని రోగికి ఏమి ప్రయోజనము? వ్యాధియొకచోట మరియొకరూపమున జృంభిత శక్తితో ప్రత్యక్షముకాదా?

ఇది బాధ్యత ఛాయగాని బాధ్యత సత్వముకాదు. కావున నేడిల్లర రాయబారములకు ఆశపడక ప్రభుత్వసహాయముతో యీభూస్వామి విధానమును నిర్మూలింపచేయుటకు, ఎస్టేట్సు ల్యాండు ఆక్టును సవరించుకొనుటకు రైతు సంఘము ప్రయత్నించుచున్నది. ఇందు విప్లవాంకురము లెచట గాన్పించుచున్నవో పెద్దలే నిర్ణయించవలసియున్నది. స్వార్థపరులగుటచే పురోగాములైన మన్నుదరియు లేని మందగాములకు మహాశయములు అగ్నిపర్వతముల వలె గానిప్పించి, భీకర జ్వాలలచే లోకమును మ్రింగి తమ జీవనములను కలంచి వైచునని భయపడుట లోకవిరుద్ధముగాదు. ఇట్లే ఒక ఆంగ్లేయ గ్రంథమున గలివరు అను ఒక సామాన్య పరిమాణపు మనుష్యుడు లిల్లీపుట్ అను ఆరు అంగుళముల పొడవు గల మానవుల ద్వీపమునకుబోగా ఇతడు వారికి ఒక కొండవలె గాన్పించినాడు. ఈమాత్రపు సమాధానము జమీందారుల జీతగాండ్రకు తోచకపోవుటలో వింతలేదు, కాని, విశేష రాజకీయ పరిజ్ఞానము గలిగి, ఒకటికి పదిసంస్థల నేలి, విశేషపత్రికానుభవము గలిగిన మన్యుండల పెద్దలు "ఏమిసమాధానమునగుదురో" అని సంశయించుటమాత్రము చాల ఆశ్చర్యమును గూర్చుచున్నది. అపయుమన్ను విప్లవకారు

లనాటి జరిగిన దాడులు వచ్చినప్పటినుండి దక్షిణ [illegible] ఫ్యూడలు సదా ప్రభుత్వ సహాయము పేక్షించుచు, వారి గ్రామ రయితుల యొక్క సుఖజీవనముల బాగుటయే మా మనోవాంఛ అని ఆశించినను కలుగును? బ్రిటీషు వారి చల్లటిపాలనా వృక్ష శాఖాచాయల క్రింద విశ్రమించు ఆతురతనున్న నిస్సహాయులు, వీరలకు జమీందారీ రయితులను విప్లవకారులని పిలచి మరి ప్రభుత్వాధికారుల దృష్టిలో వారిని ప్రతిపక్షులు మంచి ఎత్తువత్తినారు గాని, ప్రయోజనముండేను ఈ మాత్రపు సత్యమును బ్రిటీషువారు గ్రహించలేరా? ఇట్టి భయోత్పాతముల కల్పించుచుండిన రాజాగారు మొన్న వెంకటగిరి సభలలోను నిన్న మోపూరు సభలలోను పోలీసు సహాయము పొందియుండిరి. తుదకు అధికారులకు యదార్థము తెలియవచ్చినదని తెలిసికొనుటకు సంతసించుచున్నాము. నిజమనోగత భావముల [illegible] సహించుచు లేకయే వెల్లడించగలిగిన ప్రతి [illegible] కిని ఇవి [illegible] బోధకములు।

ఇక [illegible] మేము ప్రజలకై పాలించు రాజులము [illegible] ఇంగ్లండు వంటి [illegible] రాజకీయ ప్రజాస్వామ్య దేశమును పాలించుచు, [illegible] రాజులు [illegible] ప్రజలకు భక్తి ప్రేమల పుట్టించు విధానమును. రాజులు మేము ప్రజల సేవకులము. విశ్వాస సంపూర్ణముగా [illegible] సంస్థాన ధీశులే పెద్దలు [illegible] ప్రజల [illegible] జమీందారులెక్కడకు!

ఇటలీలో ముసోలిని చాలనిరంకుశుడై యున్న ప్రజా క్షేమమునే లక్ష్యముగా కలవాడనుటకే [illegible] బడుచున్నాడు. మా ఆదర్శమును అట్లే [illegible] తాత్కాలికముగా యీ సంధిని సమ్మతించగలము. ఇందు [illegible], కరాచీ కాంగ్రెసు సంపూర్ణ స్వాతంత్ర్యమును గోరిన కాంగ్రెసు చేసిన [illegible] బలపడుచున్నది. [illegible] జమీందారు సమ్మతించుటలో కొంత కాలము రయితులు యీ ఆందోళన సడలించుడు. బ్రిటీషు రాజ్యమునందుగల జమీందారీ రయితుల సర్వసామాన్య హక్కులు [illegible] సర్వ విధ [illegible] హక్కుల బ్రిటీషు రయితులతో సమానముగ ఒసంగవలయు [illegible] గవర్నమెంటు గ్యారంటీ [illegible] రయితుల అధికారము, [illegible] హక్కులు రయితులకు ఉన్నట్లు [illegible].

[illegible] భూస్వాములకే [illegible] ప్రజా ప్రతినిధుల [illegible] ప్రతిపాదించు [illegible] సంఘమును [illegible] జమీందారులు [illegible] వెల్లడించు [illegible] చున్నది.

ఇది [illegible] ప్రతి రయితు అందు సభ్యుడు కావలెను.

కోట పోయినాను చెయ్య చేపలకేసు

తోసి వేసిన మేజిస్ట్రేటుగారి తీర్పులోని ముఖ్య విషయములు

మేజిస్ట్రేటుగారి తీర్పు [illegible] జడ్జిమెంటులో రాజాగారి తరఫు సాక్ష్యము పరస్పర భేదములతోను absurdities ([illegible]) [illegible] తోను నిండియున్నదనియు, అందువలన నేరము జరిగియుండునా ఒకవేళ జరిగియుండినను విశ్వాసపాత్రులు [illegible] నేరము జరిగిన [illegible] జరిగిన ఆలస్యమునకు కారణము లేదనియు, [illegible] చేసిన అనవసర ఆలస్యమునకు ఒకసారి 2 వ [illegible] మరల 8 వ [illegible] ఈ ఆలస్యమునకు సమాధానము [illegible] చేయుటకు [illegible] రాజాగారి [illegible] పోలీసు ఇన్‌స్పెక్టరు ప్రమాణమీదను చెప్పి [illegible] రాజాగారు [illegible] 253 సెక్షన్ (1) ప్రకారము త్రోసివేసినారు.

వెంకటగిరి తాలూకా జమీను రయితు సంఘము.

సభా వేదిక, మోపూరులో తే 8-10-1931 దిన చేయబడిన తీర్మానములు.

1. వెంకటగిరి తాలూకాలో సంఘ గ్రామముల [illegible] జమీను రయితు సంఘముల నెలకొల్పుటకు [illegible] వారిని ఉపసంఘముగా నియమించడమయినది.
   1. శ్రీ [illegible] కాసరం వెంకురెడ్డిగారు.
   2. " పెట్లూరు గోవింద రెడ్డిగారు.
   3. " [illegible] సుబ్బారెడ్డిగారు
   4. " వల్లా నారాయణరెడ్డి గారు, వంటవానిపల్లి.
   5. " [illegible]పల్లి రామకృష్ణ రావుగారు.

2. వెంకటగిరి తాలూకాలో నుండే జమీందారీ కంచీను ఆయా గ్రామస్థులకు ఆయా గ్రామ మెట్ట, మాగాణి సాగుబడి భూమి యిప్పటి విస్తీర్ణముగా [illegible] సేద్యము క్రింద [illegible] కంచి భూమిని యకరము 1-8 వ 0-3-0 ల [illegible] తో గ్రామస్థుల [illegible] యివ్వవలసినదిగా వెంకటగిరి జమీందారుగారిని కోరవలసినట్లు, జిల్లాసంఘము వారిని యీ సభవారు కోరుచున్నారు.

3. జమీందారీ శిస్తు పద్ధతి యే క్రమమైన పద్ధతి ననుసరించి కూడా యుండలేదు గనుక, యీ పద్ధతి జమీందారీ రయితుల దుస్థితికి కారణమై వారిని బాధపెట్టుచున్నది గాన రయితుల స్థితిని బాగుచేయుటకు [illegible] గవర్నమెంటు గ్రామములందు [illegible] భూములన్ని [illegible] గవర్నమెంటు గ్రామములందు [illegible] శిస్తు నిర్ణయించవలసినదిగా, జమీందారువారిని యీ సంఘము వారు, జిల్లాసంఘముద్వారా కోరుచున్నారు.

4. ధాన్యపు శిస్తు గ్రామములందు [illegible] మాన్పవలసినదిగా, జమీందారు గారిని జిల్లాసంఘముద్వారా కోరడమైనది.

5. శాసనసభలకు, లోకల్‌బోర్డులకు కాంగ్రెసు అభ్యర్థులనే పంపవలసినదిగా యీ సభవారు తీర్మానించుచున్నారు.

మోపూరులో జమీందారీ రైతుల సభలు.

పోలీసుల భయప్రదర్శనము, జమీందారీ ఉద్యోగుల గలభా ప్రయత్నాలు.

3000 మంది రైతులతో సభలు నిర్విఘ్నముగా నెరవేరుట.

(మా స్వంత విలేఖరి).

వెంకటగిరి సభలకు నిషేధాజ్ఞ లివ్వబడిన రయితుల సత్యమాందోళన వెలిగట్టబడు పూనుకొన్నది మొదలు రయితులలో ఉత్సాహము, పట్టుదల, కార్య దీక్ష హెచ్చినవి. అంతకు మునుపున్న భయము పోయినది. జమీందారుల విరోధ ప్రయత్నాలు దినదినము హెచ్చుగు కొలది రయితులలోని దాస్యభావాలు మృగ్యముగా పోవుచున్నవి.

మోపూరు సభలు

ఈ నెల 8 తేదీన వెంకటగిరికి 8 మైళ్ల దూరమున మోపూరులో జిల్లా జమీందారీ రయితు సంఘ కార్యనిర్వాహక సమావేశమున్నూ, వెంకటగిరి తాలూకా సంఘ కార్య నిర్వాహక సమావేశమున్నూ, కాంగ్రెసువారి గాంధి జయంతి ఉత్సవమూ, వెంకటగిరి తాలూకా సంఘ సమావేశమున్నూ ఏర్పాటుచేసినారు. ఇది తెలిసిన మొదలు నగర ఉద్యోగులకు నిద్ర లేదు. ఏవిధాన్నైనా యీ సమావేశములు జరుగకుండా చేయుటకు విశ్వప్రయత్నాలు చేయుటకు మొదలు పెట్టిరి. రయితులందరు యీలాటి సభలకువచ్చి ఉపన్యాసములు విన్నచో ఉద్యోగుల నోట్లో మట్టిపడునని భ్రాంతితో జమీందార్లకు లేనిపోని అపోహాలవల్ల వారిచేత స్థానిక పోలీసువారి ద్వారా తిరుగా 144 సెక్షను క్రింద యీ సభల చెదర గొట్టుటకు ప్రయత్నించిరి. కాని యీసారి 144 సెక్షను వస్తుందా అని ప్రజలలో చాలా సంశయము వ్యాపించినది. సభలకు ముందురోజునే నెల్లూరు నుండి 25 మంది రిజర్వు పోలీసులున్నూ ఒక సార్జంటున్నూ మోపూరుకు వెళ్లుటయూ అంతకు ముందే డిప్టీసూపరింటెండెంటుగారు వెంకటగిరిలో మకాము చేసి మోపూరు వెళ్లి చూచివచ్చుటయూ, సర్కిల్ ఇన్స్పెక్టరుగారు ముందురోజున కూడా వెళ్లి తాలూకా మేజస్ట్రీటుగారితో మాట్లాడివచ్చుటయూ, సబ్ మాజస్ట్రీటుగారు ముందు రోజునే మోపూరులో మకాము చేయుటయూ చూచి అప్పుడు ప్రజలలోమ్మాత్రము 144 సెక్షను ఇచ్చి సభల నిషేధించెదరని అనుమానము హెచ్చినది.

కనీసపు కోర్కెలు

జమీందారీ రైతు పత్రికను కోరు కనీసపు వాంఛలివి.

1. గవర్నమెంటు రయితులవలెనే జమీందారీ రయితులకు వ్యవసాయపు భూములపై హక్కు సర్వముండవలెను.
2. చట్టమును యీప్పటికి సవరణ చేయవలెను.
3. ప్రజా సభలు పెట్టుకొనవలెను. దివాను అధిక సంఖ్యాకులు నాయకులు. స్వంత ఆస్తినివలె మిగత ఎస్టేటును సభాముఖమున చేయవలెను. సభ అనుమతి లేనిదే ఏమ్మాత్రమైనా ఖర్చింపరాదు.

వీటికి సమ్మతించనిచో

జమీందారీ రైతు సంఘములు నిదురింపవు.

పోలీసువారి హడావిడి.

పోలీసు పటాలమంతయూ ముందుగనే మోపూరు చేరి గ్రామవీధులలో కవాతులు చేయుచూ ప్రజలలో భయమును పుట్టించు ప్రయత్నము చేసిరి. 8 తేది ఉదయమునకు మోపూరులో 25 మంది రిజర్వు పోలీసుల సార్జంటు, సబ్ ఇన్స్పెక్టరులు ముగ్గురు, సర్కిల్ ఇన్స్పెక్టరులు ఇద్దరు, డిప్టీ సూపరింటెండెంటుగారు, సబ్ మేజస్ట్రీటుగారు, సి. ఐ. డి. ఉద్యోగులు కొందరు వీరంతా యుద్ధమునకు వచ్చినట్లు దర్శనమిచ్చిరి.

సంస్థాన ఉద్యోగులు, సంస్థానాధికారుల కోలాహలము గారికి జూపల్లి వెంకటాద్రిరావుగారు రాజాగారి అంతరంగిక ఉద్యోగి గారగు [illegible] గోపాలరావుగారున్నూ, ఫారెస్టు ఉద్యోగి జూపల్లి రామగోపాలరావుగారున్నూ, వెంకటగిరి [illegible] లేక పేటన్నూ, రాజాగారి వెంకటగిరి హైస్కూలులో టీచరుగానున్నా ఆనంద వెంకటపతిగారి వెంకటసుబ్బయ్యగారున్నూ, బల్యాల వెంకట్రామయ్యగారున్నూ కొంతమంది అరవములున్నూ వచ్చియుండిరి. యీ అరవమాలలు కొందరు సంస్థాన నౌకర్లనియు, కొంతమంది వీరి చుట్టములలో కట్టెలు తెచ్చుకొని జీవించు కారణమున వీరి పలుకుబడిలో యుండినవారని తెలియుచున్నది.

నెల్లూరునుండి జిల్లా జమీందారీ రయితు సంఘాధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి వగయిరాలు 8 తేదీ 12 గంటలకు మోపూరు చేరిరి.

రైతుల అఖండోత్సాహము.

మధ్యాహ్నము 12 గంటలకు చుట్టుపట్ల రయితులు స్త్రీలు, పురుషులు, బిడ్డలు, 3, 4 వేలమంది చేరియుండిరి. నిరంతరము బానిసత్వమునకు లోనైయున్న రయితులు యీస్వాతంత్ర్య జ్యోతి కిరణ ప్రసారము వలన తమ దాస్యవిముక్తికి కష్టనివారణకు నిశ్చయమునకై యున్న వేలమంది వచ్చిరి. కమిటీ మీటింగులకు పోలీసు కంచె [illegible] అక్కడ వచ్చినారేమయు, కమిటీ మీటింగులకు పోలీసువారినిగాని యితర పత్రికా విలేఖరులనుగాని రానీయలేదు.

వీరాస్వామిరెడ్డిగారి మేడలో కమిటీమీటింగులు అతిశాంతముగా జరుగుచుండినవి. రయితుల [illegible] సభలకు [illegible] ముఖ్యులకు 8 వేలమంది రయితులు [illegible] రాగా వచ్చిరి.

సంస్థానోద్యోగుల గలాటాలోద్దేశము [illegible] రయితులను [illegible] కాకపోయినందున [illegible] వారి [illegible] నవ్వుల పాలైంది.

(8-వ పేజీ చూడుడి)

వింత మనుండియు జమీందారీ రైతు బాధల ఉపశమింపజేయుటకు ప్రేమైనను కదల్పుటలేదు! కావున రైతుస్వయం సాహాయము పై ఆధారపడవలయునని ప్రార్థించుచున్నాను. మనశక్తి లోపించిన శిస్తులనే కట్టనన్నట్లైతే ఆపైనకట్టుటకు రయితులందరు నిరాకరించవలయును. పర్వ దేశమున యీరాశిస్తును అర్థికరీతిచు అందుకు. మరియు న్యాయమైన పరిష్కారమును కూర్చగలిగిన వాతావరణమును స్వయంకృషిచే రయితులు కలుగజేయవలెను.

గాంధిగారి పటము ఉత్సవము.

కాంగ్రెసువారు జయప్రకటిత గాంధిగారి పటమును చర్చిస్తూ పెట్టి ఉత్సవము సాగించిరి. చన్నరమును దక్కన్ గ బలపరిచెను. ఈ ఉత్సవమునకు ముందుగా [illegible] ప్రజలు పూర్ణముగా వచ్చిరి. ఉత్సవము అతిగొంతికముగను మహా వైభవముగను సాగినది. ఇంటింటి కర్పూర నీరాజనములును నైవేద్యములును కొబ్బరి మహాత్మునిపట్ల ప్రజలకు గల భక్తి శ్రద్ధలు తెల్లమింది. ఉత్సవము ఏర్పాట్లు రయితులే చాలా చక్కగా ఏర్పాటు చేసిరి. కాంగ్రెస్ బహు చక్కగా వెలిగె సభాధిపతి సుందరరామిరెడ్డిగారు అధ్యక్షత వహించిరి, పోలీసువారు కూడ సభాధిపతి ఆజ్ఞలపాలించుట ప్రశంసనీయము. ఉత్సవము సాయంకాలము కంటలను పూర్తి చేయబడెను. ఈ ఉత్సవమునకు పోలీసువారు గాని యితర అధికారులుగాని రాలేదు. సి. ఐ. డి. ఉద్యోగము మాత్రము వచ్చిరి. ఉత్సవము నిరాఘాటముగా సాగించిరి.

బహిరంగసభ.

అల్లరి ప్రయత్న విఫలము.

ఆ దినమునందు [illegible] ప్రబలియున్న వదంతులను బట్టి బహిరంగసభ యేమైనా అవరణములో జెట్టిన బాగుండునని తలంచిరి. ఒక రెడ్డిగారి యింటి ఆవరణమునకు సంబంధించిన ఒకగొప్ప తోటలో సభ చేర్పాటుచేసిరి. యీ తోటకు చుట్టు రాళ్లుగోడ ఎత్తైనదిగ నున్నది. దాని ఆ రెడ్డిగారి వాకిటిమార్గమునుండి యీ తోటలోకి పోవలసి యున్నది. గాన యీ ద్వారమునద్ద వాలెంటీర్లను లోపలికి పంపవలసిన వారిని గుర్తుపట్టి రయితులను లోనికిపంపిరి.

గలభా చేయుటకు రానెంచుకొన్న వారినితప్ప తక్కినవారి నందరిని సభకు రానిచ్చిరి.

తోటచుట్టు రాళ్ల ప్రహరిపద్ద వాలెంటీర్లు కావలా కాసిరి. యీ ప్రహరివాటి యెవ్వరిని రానివ్వలేదు. పోలీసుకోర్టు యాత్రను తెలి యుక అదాని ప్రవేశించిరి. తమకు తెలియక వచ్చినామన్నంతనే వారిని రానిచ్చిరి. యిద్దరు సబ్ యిన్‌స్పెక్టర్లున్నూ, ఒకసర్కిల్ యిన్‌స్పెక్టరు గారున్నూ, సి. ఐ. డి. ఉద్యోగులున్నూ యీ సభకు వచ్చిరి. తక్కిన ఉద్యోగులెవ్వరు రాలేదు, అనవసరముగా కొంతమంది అడ్డగించు దారి ప్రవేశపట్టుగా వారెంటుల్లు అడ్డగించిరి. వారంతట లోనికి రాకనే వెడలిపోయిరి.

సంస్థానోద్యోగుల నిర్బంధ ప్రవేశ యత్నము.

వెంకటగిరి సంస్థానపు రయితు సెంట్రల్ సంస్థానోద్యో గుడు శైక [illegible] గుడు గారు ముందే దిన్నెపల్లి శాస్త్రిగారు కూడ వారితో పెక్కు ప్రుమంది సభలో ప్రవేశించుటకు ప్రయత్నించిరి, కాని వీరిని లోనికి రానివ్వలేదు. కొంత సేపు ప్రాకారము బయట తర్వాత వెడలిపోయిరి. వీరు సభలో ప్రవేశించుటకు తలిచిరి.

వెంకటగిరిలో తే 1–8–31 ది జరిగిన బహిరంగ సభలో వీరివల్ల కొంత అల్లరి జరిగియుండుటచే వీరిని లోనికిరానివ్వలేదు.

బలవంతముగా ప్రవేశించుటకు ప్రయత్నించుట సాధ్యముగాక వెడలిరి.

బహిరంగసభ.

శతకోటి కల్యాణరావుగారు అధ్యక్షత క్రింద సభజరిగెను. రైతులు మాను తెలిపిరి వచ్చిరి. ప్రథమమున ప్రార్థన జరిగెను. తర్వాత గాంధి మహాత్ముని ఉపన్యసించిరి. తర్వాత పెల్లూరు వెంకట్రామానాయుడు మహాత్ముని అహింసా సిద్ధాంతమును గూర్చియు, జమీందారీ రయితులు యీ అహింసాసిద్ధాంతమును అవలంబించి వారి జమీందారుల నిరంకుశ చర్యలు నిర్మూలించవలసిన విధమును, జమీందారులచే నిర్బంధ ప్రయత్నములను పూనుకొన్నను రయితులు అహింసా సిద్ధాంతమును యేట్లాచరించవలెనో బోధించిరి. తర్వాత కటకంచెర్ల వెంకట్రామారావుగారు మీరు [illegible] జమీందారు రయితుల వారు చేసిన తీర్మానములను చదివి వివరించి పోలీసువారును జమీందారులును అవసర శ్రమపడి చలవలెను తీర్మానోద్దేశ్యములు గూర్చియు, మహాత్ముని జీవిత సిద్ధాంతములు గూర్చి మాట్లాడిరి. తర్వాత అధ్యక్షులు కల్యాణరావుగారు పోలీసుల అనవసరవాదనా విధిని గూర్చియు, మహాత్ముని వ్రతంబును గూర్చియు, మాట్లాడిరి. అంతట సభ చాలించబడినది.

చాలాదూరమునుండి వచ్చిన రయితులందరు ఆ రాత్రి అచ్చట నేపుండిరి. గ్రామములోని రయితులందరు యీ అతిథులకు తమ తమ యిండ్లలో భోజనములను పెట్టి అవసర భక్ష్యాలు సౌకర్యములు చేయించిరి. యీ రయితులకు యీ లాటి బాధ తప్పెను. అన్ని యేర్పాట్లు బాగుగానే జరిగినవి. ఇందుకు అరవ్వారు సుబ్రహ్మణ్యంగారు, కాపవరం చెంచురెడ్డి, పెట్లూరు గోవిందురెడ్డి వగైరా రెడ్డిగార్లు వందనీయులు.

జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారి ఏకపక్ష ప్రవర్తన.

[illegible] నుండి వచ్చిన బాటసారులు దిగ్గొని నిలచెట్టియుండగా [illegible] జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారు [illegible] రోడ్, చేసినాడు గనుక [illegible] వెలుపల పెట్టబడిన పాపము అప్రేమిరమ [illegible] అని తక్షిణమునగూడ పోలీసుకై అంగవస్త్రమును [illegible] యీ దేవుడు యింటినుండియుద్ద ప్రజానీకము అధికారములు [illegible] కానీ పచ్చుల నాటకము లేదు, యింతకుగా జిల్లాబోర్డు వాటి తమ చేతుల్లో వుండాలని యెట్టి ప్రయత్నముల చేయుటకు కావలెను వచ్చిన ప్రయోజనములను చూపించిన [illegible] అనివ్వక [illegible] ఎంత తర్వాతైన [illegible] గ్రహించగలరు.

రయితుల ఉద్యోగులు యెంతమాత్రమైనా [illegible] చినప్పుడే యితరులైనా పోలీసు [illegible] తప్పించబడునని యిచ్చుట అధికారులు [illegible] గమనించవలసి యున్నది. జిల్లా సూపరింటెండెంటు గారు కూడ [illegible] వచ్చి విచారించి పోయినట్లు తెలియుచున్నది.

అనవసరములను ధరపెట్టి వ్యాపారస్థులు [illegible] వారికి నిర్బంధించి [illegible] యింకా అదే [illegible] పోలీసువారు [illegible] ప్రకటింపక పనులను [illegible] పై దాని తెలపుట చాలాగర్హ్యము.

వెంకటగిరి సభలు రైతుల కర్తవ్యము

(కి-వ కేశరావు)

రయితుపత్రికకు చందాదార్లను చేర్పించి పోషించవలసినదన్ని సంఘములనుచే మనకుండు యావత్తు కష్టములు పటాపంచలై పొవుపోగలవన్ని మనవిచేయుచున్నాను. వెంకటగిరిలో జరిగిన రయితు మహాజనసభలు వాటికి కలిగిన [illegible] ములు ఆ సేతు హిమాచలపర్యంతము [illegible] శములోను ప్రసిద్ధికెక్కియున్నవి [illegible] యము వచ్చినపుడు మొన్నకష్టము [illegible] మోసముతో భరించుటకు సన్నద్ధు [illegible] వుండి నన్నును తమ రైతు సోదర [illegible] కాపాడుకొనుటకై బద్ధకంకణులై [illegible] మన పుణ్యనుమును సాగించుట [illegible] ఈ విషయమై తగు శ్రద్ధ వహించు రైతు సోదరులను వేడుచున్నాను.

ఒక రైతు.

వెంకటగిరి సభలు: రైతుల కర్తవ్యము.

రాజాగారి పక్షసభలో సంగతులు.

వెంకటగిరిలో జరిగిన రైతు మహాజన సభలపుడు వెంకటగిరిలో రాజాగారి పక్ష సభయొకటి జరిగినది అందరికి తెలిసినదే. ఆసభ కరుదెంచిన రైతుసోదరులతో సంప్రదించి ముచ్చటించితిని. వారిలో చాలామంది గ్రామమునసబులు కరిణములే. రాజాగారికి లోబడిన తాలూకాబోర్డు సభ్యులు డిస్ట్రిక్టుబోర్డు సభ్యులు కలరు. వారిలో ఓటాశిల్కు-హరించి వారి దయాదాక్షిణ్యముపై ఆధారపడి తంటాలుపడువారు మరికొందరు వీరు విధిలేక రావలసినట్లు తటస్థించినది. కేటుంబాక యేలొల్లువారు రాక తప్పినదికాదు. వీరు యిప్పటికి 6 సంవత్సరములనాడు అక పట్టా జాయంటుగా వుండి యిస్తీఫాయిచ్చినారు. సవత్సరం 1.కి రు. 1500 ల వర్కు శిస్తు గలది ఆయిస్తీఫా అంగీకరించవలసినదిగా కోరి అనేక తంటాలుపడ్డారు. పాపము శ్రీ శ్రీ రామచంద్రారెడ్డిగారుకూడా శిఫార్సుచేశినారు. శాసనసభకు వోట్లు సంపాదించుటలో యిస్తీఫా అంగీకరించెదమని గట్టి నమ్మకము చెప్పినారు. మనరాజాగారు యిప్పటికి ఆవాగ్దానము ఫలించలేదు. వారికి పిలుపురారడంతో అందుకొరకేనని చాలాసంతసముతో కసిగిడినారు. మరికొందరు డిక్రీలు బాకీ హెచ్చుగా వున్నందున పిలిపించినపుడు పోపోనే అవిధేయుల లీస్టులో చేర్చుదురని యేమి తంటాలు (యీ ఆర్థిక దురవస్థ రోజులలో) పెట్టుతారోయని భయపడి వచ్చినారు. రైతుల భయపెట్టుటకు యీ డిక్రీలేగదా ఆధారము.

రాజాగారు రైతుభక్తులధరించుట

వారు చెప్పడంలో పైవిధముగాతంటాలు యుండుటవల్ల వచ్చినామనియు. కొలదా వారికి రయితులకష్టములు యిచ్చి కంపించారనియు వారురావడం వారికేచాలా అసంతృప్తియనియు వారురావడంలో రైతుసభలకు చాలాహానికరము చేశినామనియు వారిలో చాలామంది రైతుమహాజన సభకు ఆహ్వాన టిక్కెట్లుకొన్నామనియు రైతుసభలు జరుపుట ముఖ్యమనియు అందువల్లనే తమకు ఆహ్వానములు వచ్చినవనియు తమకి ముఖ్యముగా పొరబాటనియు యిక నెన్నికష్టములు వచ్చినను రైతుసభలకు తప్పక వచ్చెదమనియు రాజాగారి మహాలులో సభలో పాల్గొనియుండినను మనస్సానము రైతుసభయందే యుండినదనియు ప్రతికూల భావము యెప్పుడు లేదనియు రైతులెల్లరు క్షమించవలసిన దనియు చెప్పినారు. ఆప్రకారం చెప్పుకొనుచున్నారు. అప్పను శాసనోల్లంఘనము జరిగినపుడు యెన్నిరాజభక్తి సభలు జరిగియుండలేదుగనుక వారు రాజపక్ష సభలో పాల్గొని వారికష్టములు నివారించుకొంటే వారునూ మన రైతుసోదరులేగనుక వారి ఆదాయము మన ఆదాయమేనని భావించ కోరుచున్నాను.

మహారాజాగారి వాగ్దాన భంగము

మొట్టమొదట రాజాగారు శాసనసభకు పోవుటకు వోటునిమిత్తమై యెన్ని వాగ్దానములు చేశినారు? ఒక్కటికూడా నెరవేర్చలేదుగదా! రెడవదఫా శాసనసభకు ప్రజాప్రతినిధిగా పోవునపుడు యెన్నియో ఆశలు యెన్నియో వాగ్దానాలు చేశినారు రైతుల బాగోగులు విచారించుటకు తమకు వక్క గడియైనా తీరక లేదన్నారు. తీరికలేక యేఘనకార్యం సాధించారో చెప్పలేదు. తుంగభద్రా ప్రాజెక్టు? తీసుకరావడముకే నేను శాసనసభకు పోవడమన్నారు. అసలు చెర్వులకు బొత్తుగా కట్టలు లేక పొమపెట్టుచుండ యెందులకో తుంగభద్రా ప్రాజెక్టు వీరియస్టేటులోనే అంతకుమించిన నదులు నాథుడులేక సముద్రముల పాలగుచున్న నే ల్యాండు ఆక్టు నవరణకు వచ్చినపుడు రైతులలో ముఖ్యులగు వారి విరోధి వారియిష్టప్రకారమే సభలో మాట్లాడెదమని తలవిచ్చినారే యేదీ నీరు తలవిచ్చిన ప్రకారము జరిపించినది. రైతుల తరపునపోయి రైతులకు యేమి సహాయముగా మాట్లాడినదీ పుచ్చుకొన్న శ్రద్ధ పత్రికలోనైనా కనుపడలేదే. సమయమువచ్చినపుడు సమయానుకూలముగా మాట్లాడకేనా యినియేనా రాజలక్షణములు సిమ్లాలో రాజప్రతినిధిగారివద్దకు జమీందార్లుపోయి ప్రత్యేకపు హక్కులు కోరగా రైతుల భావిభాగ్యోదయమే నిర్ణేయోదాయకమని మున్నూరు వదించియుండ జమీందారులు మాత్రం సభలు జరుపవచ్చు తమహక్కులకై దేశదేశములు తిరుగులిడవచ్చు యిప్పటి శాసనమే రయితుల గొంతులకు వురితాడు అయియుండ యిక ప్రత్యేకపు హక్కులేల కావలయునో అని సంపాయించి యేమిచేసెదరో మనకు తెలిశినదికాదు. జమీందారీ రయితులు అనేక యిబ్బందులకు లోనై వారి హక్కులకొరకు వారుసభలు జరుపడం వారికిగిట్టను.

రాజాగారి లండను యాత్ర ప్రజల బాధమునకు.

రాజాగారి లండను యాత్ర రయితుల కష్టములు నివారించుట కేనట సొంతకు 50 వేలు ఖర్చుపెట్టుకొని లండనుకు పోవుట రయితుల కష్టములు నివారించుట వారిహస్తగతులలో వారికృపాకటాక్షములో వుండగా యెవరినో ఆశ్రయించుట యెందులకో వెంకటేశ్వరునకే యెరుక. యిట్టితియ్యని పలుకులకు ఆమోదించడం నమ్మకము యిక హాస్యగానికి తేలుకుట్టినట్లు యేర్పడుచున్నది.

రయితుల కర్తవ్యము.

ఓ రయితు సోదరులారా, మనము నిద్రావస్థనుండి మేల్కొని గ్రామగ్రామములో రయితుల సంఘములు స్థాపించుకుని కష్టనష్టములు చర్చించుకుని తీర్మానములు చేయుచూ అట్టి తీర్మానములు పత్రికలకు తెలుపుచూ సంఘముకు మెంబర్లను చేర్చుచూ సంఘబలిమిని చేకూర్చ వలశినదనిన్ని జమీందారీ

దీనికొరకు 7-వ పేజీలో చూడుడు.

ముద్రాపకుడు, ప్రకాశకుడు:— జిల్లాను వెంకట్రామానాయుడు, వెంకటేశ్వర విలాస ముద్రాక్షరశాలలో ముద్రితము, కొత్తపేట, నెల్లూరు.